మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | సోమవారం | 13-10-2025 | సంపుటి : 14 | సంచిక :127 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Monday | 13-10-2025 | Volume :14 | Issue:127 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066




పాట్నా అక్టోబర్ 12 (నమస్తే హైదరాబాద్) బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల పంపకాలకు సంబంధించిన ఫార్ములాను ఎన్డీయే ఆదివారంనాడు ఖరారు చేసింది. బీజేపీ, జేడీయూ చెరో 101 సీట్లలో పోటీ చేయాలని నిర్ణయించాయి. దీంతో విపక్ష మహాకూటమి పరిస్థితి ఏమిటనేది ఆసక్తికరంగా మారింది. విపక్ష కూటమి వర్గాల సమాచారం ప్రకారం, అతి త్వరలోనే సీట్ షేరింగ్ ఫార్ములాను కూటమి ఖరారు చేయనుందని, ఈవారంలోనే అభ్యర్థుల ప్రకటనతో పాటు సంయుక్త మేనిఫెస్టోను కూడా విడుదల చేయనుందని తెలుస్తోంది. కాగా, సీట్ల పంపకాలకు సంబంధించి ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య మంతనాలు కొనసాగుతున్నాయి. ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్, తేజస్వి యాదవ్ ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నారు. ఈ క్రమంలో ఇరు పార్టీల అగ్రనేతలు సోమవారంనాడు మరోసారి సమావేశమవుతారని తెలుస్తోంది.

బిహార్‌లోని కూటమి భాగస్వామ్య పార్టీలతో తమ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతున్నట్టు కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి జైరామ్ రమేష్ తెలిపారు. కాంగ్రెస్, ఇతర పార్టీలు ఎక్కడయితే బలంగా ఉన్నాయో ఆయా నియోజకవర్గాలపై ఖర్గే తుది చర్చలు జరుపుతున్నారని చెప్పారు. గత రెండు రోజులుగా ఖర్గే ఇదే పనిమీద ఉన్నారని వెల్లడించారు. మహాఘట్‌బంధన్ లోని కొత్త భాగస్వాములకు తాము సీట్లు సర్దుబాటు చేయాలని, రాబోయే రెండు రోజుల్లో అన్ని సీట్లలో పోటీ చేసే అభ్యర్థుల ఖరారుతో పాటు అధికారిక ప్రకటన ఉంటుందని జైరామ్ రమేష్ తెలిపారు.
కాగా, గత బిహార్ ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీ చేసిన స్థానాలపైనే ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని, 50 కంటే ఎక్కువ.. 70 కంటే తక్కువ సీట్లను కాంగ్రెస్‌కు కేటాయించే అవకాశాలున్నాయని ఆ పార్టీ వర్గాల సమాచారం. గత ఎన్నికల్లో కాంగ్రెస్ 70 సీట్లలో పోటీ చేయగా, 19 సీట్లు గెలుచుకుంది. ఆర్జేడీ 144 సీట్లలో పోటీ చేసి 75 గెలుచుకుంది.




హైదరాబాద్, అక్టోబర్ 12 (నమస్తే హైదరాబాద్) ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంత్రుల మధ్య నెలకొన్న పంచాయితీ తాజాగా కీలక మలుపు తిరిగింది. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవహారశైలిపై పీసీసీకి మహిళా మంత్రులు ఫిర్యాదు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఇద్దరు మహిళా మంత్రులు సీతక్క, కొండా సురేఖ.. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై పీసీసీ చీఫ్ ఆదివారం నాడు హైదరాబాద్‌లో స్పందించారు. మంత్రి పొంగులేటిపై మంత్రులు సీతక్క, కొండా సురేఖ ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. తమ ఇంటి సమస్యలను తామే పరిష్కరించుకుంటామని స్పష్టం చేశారు.మరోవైపు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఎమ్మెల్యేలు కొండా సురేఖ, సీతక్క రేవంత్ రెడ్డి కేబినెట్‌లో కీలక శాఖల మంత్రులుగా ఉన్నారు. అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సైతం అదే కేబినెట్‌లో అత్యంత కీలక శాఖ మంత్రిగా కొనసాగుతున్నారు.అయితే, తాజాగా మేడారం జాతరకు సంబంధించి పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ఆయా పనుల టెండర్ల విషయంలో మంత్రుల మధ్య విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. ఈ టెండర్లలో అధిక శాతం పనుల టెండర్లను పొంగులేటి తన వర్గానికి ఇప్పించుకున్నట్లు తెలుస్తోంది.
అదీకాక ఇప్పటికే మంత్రి కొండా సురేఖ దంపతులకు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలువురి ఎమ్మెల్యేలకు మధ్య దూరం భారీగా పెరిగింది. అలాంటి వేళ.. జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రితో సైతం విభేదాలు రావడంతో.. ఈ పంచాయితీ కాస్తా ఢిల్లీకి చేరినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు పొంగులేటితో కొండా సురేఖకు మాత్రమే విభేదాలు ఉన్నాయనుకుంటే.. తాజాగా ఆ జాబితాలో సీతక్క సైతం చేరడం గమనార్హం. ఈ నేపథ్యంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పై విధంగా స్పందించారు. అయితే, తానెవ్వరి మీదా ఫిర్యాదు చేయలేందటూ మంత్రి సీతక్క ట్విస్ట్ ఇచ్చారు.

## హరీశ్‌రావు చర్యలు

సిద్దిపేట, అక్టోబర్ 12 (నమస్తే హైదరాబాద్) ఉపాధి కోసం తెలంగాణ రాష్ట్రం నుంచి వెళ్లి జోర్డాన్‌లో చిక్కుకున్న గల్ఫ్ కార్మికుల తో ఫోన్‌లో మాట్లాడారు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు . ఆందోళన పడకండి.. బీఆర్ఎస్ అండగా ఉంటుందని కార్మికులకు ఆయన ధైర్యం చెప్పారు. జోర్డాన్‌లో చిక్కుకున్న గల్ఫ్ కార్మికులతో హరీశ్‌రావు మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కార్మికుల సమస్యలను విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. వారిని తెలంగాణకు రప్పించేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. కార్మికుల ఇబ్బందులు తమ దృష్టికి వచ్చిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లామని వివరించారు హరీశ్‌రావు. అధైర్య పడొద్దు.. మరోవైపు.. బీఆర్ఎస్ పార్లమెంటరీ నాయకులు, రాజ్యసభ ఎంపీ సురేష్ రెడ్డి.. విదేశీ వ్యవహారాల శాఖ అధికారులతో మాట్లాడుతున్నారని తెలిపారు.

2లో



## జంబో జాబితాకు నో!



- బీజేపీ రాష్ట్ర కమిటీలో పరిమిత సంఖ్యలోనే పదవులు
- ఎక్కువ మందికి చోటు కల్పించే ప్రతిపాదన పక్కకే..
- భారీ జాబితాకు కోతపెట్టిన జాతీయ నాయకత్వం
- ఢిల్లీలో పార్టీ అగ్రనేతలతో రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు భేటీ
- జుబ్లీహిల్స్ ఉప ఎన్నిక సన్నద్ధతపై నివేదిక
- నేడు అభ్యర్థిని ఖరారు చేసే అవకాశం


హైదరాబాద్/ న్యూఢిల్లీ, అక్టోబర్ 12 (నమస్తే హైదరాబాద్) రాష్ట్రంలో పార్టీ పదవుల కోసం బీజేపీ నేతలు పెట్టుకున్న ఆశలపై జాతీయ నాయకత్వం నీళ్లు చల్లింది. రాష్ట్ర కమిటీలో మరికొందరు సీనియర్లకు చోటు కల్పించడంతోపాటు అనుబంధ విభాగాల్లో ఎక్కువ మందికి అవకాశం కల్పించేలా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు రూపొందించిన భారీ జాబితాకు కోతపెట్టింది. కమిటీలు, అనుబంధ విభాగాల్లో ఇంతకుముందు తరహాలోనే పరిమిత సంఖ్యలోనే పదవులు ఉంటాయని జాతీయ నాయకత్వం స్పష్టం చేసినట్లు బీజేపీ వర్గాలు వెల్లడించాయి. రాంచందర్‌రావు శనివారం ఢిల్లీలో పార్టీ సంస్థాగత జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి సునీల్ బన్సల్ తదితరులతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు, జుబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచార వ్యూహాన్ని వారికి వివరించారు.

భారీ జాబితాతో వెళ్లినా..

రాంచందర్‌రావు గత నెల మొదటివారంలో 22 మంది సభ్యులతో రాష్ట్ర కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అందులో 8 మంది ఉపాధ్యక్షులు, 8 మంది కార్యదర్శులు, ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, కోశాధికారి, జాయింట్ కోశాధికారి, ముఖ్య అధికార ప్రతినిధి ఉన్నారు. అయితే పదవులు ఆశించిన కొందరు అసంతృప్తి వ్యక్తం చేయడంతో.. రాంచందర్‌రావు రాష్ట్ర కమిటీలో, వివిధ విభాగాల్లో మరికొందరికి అవకాశం కల్పించేలా భారీ జాబితా సిద్ధం చేసుకుని ఢిల్లీ వెళ్లారు. ఆ నియామకాలకు జాతీయ నాయకత్వం అనుమతి కోరారు. మరో ఇద్దరు ఉపాధ్యక్షులు, ఇద్దరు కార్యదర్శులు, 20 మందికిపైగా అధికార ప్రతినిధులను నియమిస్తామని వివరించారు. కానీ, గతంలో ఉన్న పదవులకు మించివద్దని, జాబితాను కుదించాలని జాతీయ నాయకత్వం స్పష్టం చేసినట్లు తెలిసింది. ఈ క్రమంలో 10-12 మందికి మాత్రమే అధికార ప్రతినిధులుగా అవకాశం రావొచ్చని సమాచారం. కాగా, ఢిల్లీ

2లో

## నేను ఎవరి మీదా ఫిర్యాదు చేయలేదు: మంత్రి సీతక్క



హైదరాబాద్, అక్టోబర్ 12 (నమస్తే హైదరాబాద్) : మేడారం ఆలయ అభివృద్ధి పనుల విషయంలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కు తాను ఎవరి మీదా ఫిర్యాదు చేయలేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. 'సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి విషయంలో ఇద్దరు మంత్రుల మధ్య విభేదాలు అంటూ మీడియాలో వార్తలు వచ్చాయి.. మీడియాలో వచ్చిన వార్తలను పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లా. వీలైనంత త్వరగా వివాదానికి ఫుల్ స్టాప్ పడేలా చూడాలని పీసీసీ చీఫ్ ను కోరాను' అని మంత్రి సీతక్క తెలిపారు.ఆదివాసీ వీర వనితలు సమ్మక్క, సారలమ్మ ఆలయ అభివృద్ధి పనుల చుట్టూ ఏ చిన్న పాటి వివాదం ఉండకూడదన్న ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యేగా, మంత్రిగా పీసీసీ చీఫ్ దృష్టికి మీడియాలో వచ్చిన వార్తలను తీసుకెళ్లానని మంత్రి వివరణ ఇచ్చారు. 'ఆలయ అభివృద్ధి పనులు అత్యంత ప్రాధాన్యమైనవి. వాటి చుట్టూ ఎలాంటి అపార్థాలు లేకుండా, పనులు సజావుగా పూర్తి కావాలి. సున్నితమైన అంశం కావడంతో, వీలైనంత త్వరగా అపార్థాలు తొలగిపోయి అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగేలా చూడమని కోరాను. అంతే తప్ప నేను ఎవరి మీద పీసీసీ చీఫ్ కు ఫిర్యాదు చేయలేదు' అని సీతక్క అన్నారు. మేడారం ఆలయం అభివృద్ధి మన అందరి బాధ్యతని చెప్పిన మంత్రి.. పనులు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా కొనసాగిస్తున్నామని వివరించారు.

## కడియం శ్రీహరి షాకింగ్ కామెంట్స్

జనగామ, అక్టోబరు 12: బీఆర్ఎస్ , కేసీఆర్ కుటుంబంపై స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిసంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర సంపాదనని కల్వకుంట్ల కుటుంబం దోచుకుందని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇప్పుడు కేసీఆర్ కుటుంబం కాంగ్రెస్‌ని తప్పుబట్టే

2లో



## తెలంగాణలో మహిళపై అత్యాచారం.

హైదరాబాద్, అక్టోబర్ 12: తెలంగాణలో దారుణ ఘటన చోటు చేసుకుంది. సభ్య సమాజం తలదించుకునే పనికి ఒడికట్టారు కొందరు దుర్మార్గులు. కూలి పని ఇప్పిస్తామని తీసుకెళ్లి మహిళపై అత్యాచారానికి పాల్పడ్డారు. చివరికి ఆమె ప్రాణాలు కోల్పోయేందుకు కారణం అయ్యారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతోంది.మెదక్ జిల్లా జానకంపల్లి పంచాయతీ సమీపంలోని ఒక తండా నుంచి కూలీ పని కోసం సదరు మహిళ మెదక్ జిల్లా కేంద్రానికి వచ్చింది. కూలీ పని ఉందని నమ్మించిన దుండగులు.. కోల్చారం మండలం అప్పాజిపల్లి శివారు ఏడుపాయల రోడ్డు వద్ద ఉన్న నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లారు. ఆమెపై అత్యాచారం చేసి, విచక్షణారహితంగా కొట్టి, వివస్త్రను చేసి స్తంభానికి కట్టేసి వెళ్లిపోయారు. రాత్రంతా నగ్నంగా స్తంభానికి కట్టి ఉన్న మహిళను

# జంబో జాబితాకు నో!

పర్యటన సందర్భంగా త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనారెడ్డితో రాంచందర్‌రావు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

ఎన్.గౌతంరావు బాధ్యతల స్వీకరణ

బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సీనియర్ నాయకులు ఎన్.గౌతంరావు, శనివారం బాధ్యతలు చేపట్టారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తదితరుల సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు.

నేడు జూబ్లీహిల్స్‌బీజేపీ అభ్యర్థి ఖరారు

రాష్ట్రంలో ఉత్కంఠ రేపుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు బీజేపీ అభ్యర్థిని పార్టీ జాతీయ నాయకత్వం ఆదివారం ఖరారు చేయనుంది. సాయంత్రం ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగే బీజేపీ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో బిహార్ అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థులతోపాటు దేశవ్యాప్తంగా ఉప ఎన్నికలు జరగనున్న 8 స్థానాల అభ్యర్థులను ఖరారు చేయనున్నారు. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ రేసులో ఉన్న ముగ్గురి నుంచి ఒకరిని ఎంపిక చేసి ప్రకటించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం బీజేపీ అభ్యర్థి రేసులో లంకల దీపక్‌రెడ్డి, కీర్తిరెడ్డి, వీరపనేని పద్మ పేర్లు ఉన్నట్టు తెలిసింది

# హరీశ్‌రావు చర్యలు

ఎలాగైనా కార్మికులని తెలంగాణకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని, అధైర్య పడొద్దని ధైర్యం చెప్పారు. ఏడాది క్రితం ఉపాధి కోసం వెళ్లి జోర్డాన్‌లో 12 మంది తెలంగాణ వలస కార్మికులు చిక్కుకున్నారని పేర్కొన్నారు హరీశ్‌రావు.చేతిలో డబ్బులు లేవు: కార్మికుల ఆవేదన..

ఈ సందర్భంగా హరీశ్‌రావుతో కార్మికులు ఫోన్‌లో మాట్లాడారు. దేశం కాని దేశంలో బిక్కుబిక్కుమంటూ నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, సిద్దిపేటకు చెందిన గల్ఫ్ కార్మికులం బతుకుతున్నామని వివరించారు. అక్కడే ఉండి బతికేందుకు చేతిలో డబ్బులు లేక, కంపెనీ అనుమతి ఇవ్వకపోవడంతో తిరిగి స్వదేశానికి రాలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని హరీశ్‌రావుకి గోడు వెళ్లబోసుకున్నారు కార్మికులు. ఎలాగైనా తమను తెలంగాణలో ఉన్న కుటుంబసభ్యుల వద్దకు చేర్చాలని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.

సైనికుల సేవ గొప్పది: హరీశ్‌రావు

మరోవైపు.. సిద్దిపేట విపంచి ఆడిటోరియంలో జరుగుతున్న సిద్దిపేట జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం ఇవాళ(ఆదివారం) జరిగింది. ఈ కార్యక్రమానికి హరీశ్‌రావు హాజరై మాట్లాడారు. 'దేశం కోసం మీరు చేసే సేవ గొప్పది. మిలిటరీలో ఉండే క్రమశిక్షణ అందరికీ ఆదర్శం. ఇతర ప్రాంతాల్లో మీరు ఉద్యోగం చేస్తే.. మీ పిల్లలు ఇక్కడ నాన్ లోకల్ అవుతున్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి పెట్టాలి. సైనికులు దేశం కోసం పని చేస్తారు.. అందుకే మీరంటే అందరికీ ఆదర్శం. తప్పకుండా మా ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సమస్యలకి పరిష్కారం చూపిస్తాం' అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## కడియం శ్రీహరి షాకింగ్ కామెంట్స్

ప్రయత్నం చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఇవాళ(ఆదివారం) జనగామలో మీడియాతో మాట్లాడారు కడియం శ్రీహరి. మాజీ మంత్రి కేటీఆర్ ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఉంటే, ఆయన చెల్లి కవిత లిక్కర్ కేసులో జైలుకు వెళ్లివచ్చిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ అభివృద్ధిపై బీజేపీ మంత్రులకు, ఎంపీలకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అడ్డుకోవడానికి మాత్రమే బీజేపీ నేతలు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు కడియం శ్రీహరి. తెలంగాణ సాయుధ పోరాటానికి పేటెంట్ హక్కు కమ్యూనిస్ట్ పార్టీదే అని ఉద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ ఇచ్చారని నొక్కిచెప్పారు. దండోరా ఉద్యమానికి పేటెంట్ హక్కు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగదని, అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో పేటెంట్ హక్కు రేవంత్ రెడ్డికి మాత్రమే దక్కుతుందని కడియం శ్రీహరి ఉద్ఘాటించారు.

## తెలంగాణలో మహిళపై అత్యాచారం.. వివస్త్రను చేసి, స్తంభానికి కట్టేసి..

గుర్తించిన స్థానికులు.. పోలీసులకు సమాచారం అందించారు.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మహిళను మెదక్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి చాలా విషమంగా ఉందని హైదరాబాద్ ఆసుపత్రికి తరలించాలని వైద్యులు సూచించారు. దీంతో అక్కడి నుంచి హైదరాబాద్ తరలిస్తుండగా పరిస్థితి విషమించి మార్గమధ్యంలో ప్రాణాలు కోల్పోయింది. మహిళ కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ ఉద్యమ కారుల ఐక్యవేదిక మండల కమిటీ ఎన్నిక



**తిరుమలగిరి అక్టోబర్ 12 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** తిరుమలగిరి మండల ఉద్యమకారుల ఐక్యవేదిక జేఏసీ కమిటీనిఆదివారం నాడు మున్సిపల్ పరిధిలోని పద్మశాలి భవన్ లో సభ్యులు సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా పులిమామిడి వెంకన్న ,ప్రధాన కార్యదర్శిగా వంగరి బ్రహ్మం, ఉపాధ్యక్షులుగా ఎర్రబెల్లి వెంకన్న ,సహాయ కార్యదర్శిగా కందుకూరి మహేష్, కోశాధికారిగా ఏపూరి నరేష్ , గౌరవాధ్యక్షులుగా దుస్సా రామ్మూర్తి

తో పాటు మరో ఐదుగురు కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ చాంద్ పాషా రాష్ట్ర కమిటీ నాయకులు భైరబోయిన వెంకటేశ్వర్లు ఎండి రహమాన్ అలీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు

# గ్యార్మీ వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి





**ఉప్పల్, అక్టోబర్ 12 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ డివిజన్ లో హబ్సిగూడా వీధి నంబర్-8 జి. జి కాలనీ లో ఎండీ.జలీల్, సయ్యద్ అజ్జు ల అధ్వర్యంలో గ్యార్మీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్యార్మీ నిర్వహణ కమిటీ సభ్యులు శ్రవణ్ కుమార్ రెడ్డి ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్ ,డివిజన్ ప్రధాన-కార్యదర్శి దేవాదాయ ధర్మాదాయశాఖ డైరెక్టర్ ధర్మేంద్ర నాయక్(ధర్మా), డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండురాజన్న , డివిజన్ సెక్రటరీ షేక్ షబీర్ , సుమన్ నాయక్, జగు, తదితరులు పాల్గొన్నారు. గ్యార్మీ వేడుకల్లో పాల్గొన్న అందరికీ ఎండి జలీల్, సయ్యద్ అజ్జు లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ఫేస్- 2 కు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్ట్ గా నామకరణం

## -రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**తిరుమలగిరి, అక్టోబర్ 12: నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** సూర్యాపేట జిల్లా ,తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో దివంగత మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరై దివంగత నేతకు ఘనంగా నివాళులర్పించారు. రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ దివంగత రామిరెడ్డి దామోదర్ రెడ్డి శాసనసభ్యులుగా,

మంత్రిగా రాష్ట్రానికి చేసిన సేవలు, త్యాగాలు మర్చిపోలేనివని అన్నారు. ఎస్సారెస్పీ జలాలను ఉమ్మడి నల్గొండ జిల్లాకు తీసుకువచ్చి ఫ్లోరైడ్ భూతాన్ని తరమడంలో దామోదర్ రెడ్డి చేసిన కృషిని దృష్టిలో ఉంచుకొని ఎస్సారెస్పీ పేస్ -2 ప్రాజెక్టుకు రాం రెడ్డి దామోదర్ రెడ్డి (ఆర్ డి ఆర్ ఎస్ ఆర్ ఎస్ పి ) 2 గా నామకరణం చేస్తామని ఇదే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఇందుకు సంబంధించి 24 గంటల్లో జీవోను

ఇస్తామని చెప్పారు .అంతేకాక ఎస్ ఆర్ ఎస్ పి లో పూడికతీత ,కాలువల లైనింగ్ పనులను చేపడతామన్నారు .రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని ముఖ్యమంత్రి తెలిపారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ,రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి , స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు, పలువురు శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, తదితరులు మాట్లాడారు.

మాజీ మంత్రి జానారెడ్డి,

ఎం ఎల్ సి శంకర్ నాయక్,

ఎం ఎల్ సి అద్దంకి దయాకర్,

కొత్తగూడెం ఎం ఎల్ ఏ కూనమనేని సాంబశివరావు,

ఎం ఎల్ సి నెల్లికంటి సత్యం,

సత్తుపల్లి ఎం ఎల్ ఏ రాగమయి,

తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ రామచందర్ నాయక్,కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి,టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వేణారెడ్డి, సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్ , గ్రామ పార్టీ నాయకులు , ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ అంజలి నిమ్బల్కర్ కి స్వాగతం పలికిన ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్





**ఉప్పల్, అక్టోబర్ 12 ( నమస్తే హైదరాబాద్):** మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా నూతన డిసిసి అధ్యక్ష, నియామకం కొరకు ఏఐసీసీ నియమించిన జిల్లా పరిశీలకురాలు అంజలి నింబల్కర్ జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ స్వాగతం పలికారు. మేడ్చల్‌లోని జిల్లా పార్టీ డిసిసి నియామకం కోసం ఆసక్తి కల్పించిన వారి నుంచి బయోడేటాలను పరిశీలించారు. అనంతరం జిల్లా ముఖ్య నాయకులతో ముఖాముఖిగా అంజలి నింబల్కర్ నిర్వహించారు. కార్యక్రమంలో పిసిసి ఆర్గనైజర్లు, మహబూబాద్ పార్లమెంట్ మెంబర్ బలరాం నాయక్ మేడ్చల్ జిల్లా యోజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మక అజయ్, ఇంచార్జ్ సురేష్ మేడ్చల్ నియోజకవర్గం అధ్యక్షులు తోటకూర రాహుల్, ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, మల్కాజ్గిరి

అధ్యక్షులు సాయి చరణ, కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు మూవీస్, హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు వాసు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తికి గోదావరి జలాలను తీసుకువచ్చిన అపర భగీరథుడు రాంరెడ్డి దామోదర్ రెడ్డి

- ఎస్సారెస్పీ ఫేజ్-2కు ఆర్డీఆర్ పేరు ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- దామోదర్ రెడ్డి కుటుంబానికి అండగా గాంధీ కుటుంబం
- ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివద్ధికి ఆర్డీఆర్ కృషి
- 40 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నేత
- దామోదర్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు
- తుంగతుర్తి ఆర్డీఆర్ సంతాప సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి







**సూర్యాపేట జిల్లా,నాగారం /తుంగతుర్తి, నమస్తే హైదరాబాద్: (అక్టోబర్ 12)** తుంగతుర్తి నియోజకవర్గానికి గోదావరి జలాలను తీసుకువచ్చిన అపర భగీరథుడు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి దశదిన సందర్బంగా ఆదివారం ఏర్పాటు చేసిన సంతాప సభకు మంత్రులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్బంగా ఆయన రాంరెరెడ్డి దామోదర్‌రెడ్డి కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, సోదరులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, కష్ణారెడ్డితో పాటు కుటుంబ సభ్యులను మొదటగా పరామార్శించారు. అనంతరం సభ వేదికపై రాంరెడ్డి దామోదర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సభను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.నలభై సంవత్సరాలుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్‌పార్టీ అభివద్ధి కోసం ఐదు సార్లు శాసన సభ్యుడిగా ఉమ్మడి రాష్ట్రంలో రెండు సార్లు మంత్రిగా ప్రజా జీవితంలో ఉంటూ ఆస్తులన్నిటిని దారదత్తం చేసి కాంగ్రెస్ పార్టీ అభివద్ధికి జెండా మోసిన కార్యకర్తలకు అండగా ఉన్న గొప్ప నాయకుడు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అని అన్నారు.రాజకీయాలలో ఒక్కసారి ప్రజాప్రతినిధి అయితేనే ఆస్తులు కూడబెట్టుకొనే నేటి కాలంలో ఐదు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా పనిచేసిన వేలాది ఎకరాల భూములను నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో వారసత్వంగా, అత్తగారి పరంగా వచ్చిన ఆస్తులను ప్రజల, కార్యకర్తల కోసం త్యాగం చేశారని అన్నారు. ఈ జిల్లాలో రాజకీయ కక్షలు, హత్యయత్నాలు, వివాదాలు, దాడులు, విపత్కర పరిస్థితులను ఎదుర్కొని కార్యకర్తలను కాపాడి కాంగ్రెస్ జెండాను నిలబెట్టిన ఘనత దామోదర్‌రెడ్డిది అని అన్నారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ భూతంతో త్రాగడానికి నీరు పనికిరాదని డబ్ల్యూహెచ్‌వో ప్రకటించిందని, ఈ ప్రాంతం పూర్తిగా ఎడారిమయమై ఉండటంతో ఈ ప్రాంతాన్ని పట్టి పీడిస్తున్న ఫ్లోరైడ్ భూతాన్ని తరిమికొట్టేందుకు, కరువు ఎడారిగా ఉన్న నల్లగొండ జిల్లాలో పచ్చని పంటలు పండాలని 40ఏళ్ల క్రితమే ఎమ్మెల్యేగా ఎన్నికైన దామోదర్‌రెడ్డి ప్రజల కోసం కొట్లాడి ఈ ప్రాంతానికి గోదావరి జలాలను తీసుకరావడం కోసం పెద్ద ఎత్తున ఉద్యమం చేశారని గుర్తు చేశారు. ఆనాడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉద్యమాన్ని ఉవ్వేత్తున ఎగిసిపడేలా చేసి ఆనాటి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ఎస్సారెస్పీ%-%స్టేజ్%-%2 ప్రాజెక్టును సాధించారని అన్నారు. శ్రీరాంసాగర్ జలాలు తీసుకరావడానికి అప్పటి ప్రతిపక్ష నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని తీసుకొచ్చి రక్తతర్పణం చేశారని అన్నారు. సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలకు ప్రాతినిథ్యం వహించి ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ టైగర్ దామన్నగా గుర్తింపు పొందారని అన్నారు. ఖమ్మం జిల్లాలో రాంరెడ్డి వెంకట్‌రెడ్డి, నల్లగొండ జిల్లాలో రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఇద్దరు జోడెడ్లలాగా కాంగ్రెస్ పార్టీని తమ భూజాలపై మోసిన నాయకులని అన్నారు. తుంగతుర్తిలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేలుకు చేతిలో రూ.50వేలు లేకున్నా 50వేల మెజార్టీతో గెలవడానికి కారణం దామన్న వేసిన పునాదులేని అన్నారు. గాంధీ కుటుంబం దామోదర్‌రెడ్డి కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటుందని, భవిష్యత్తులో దామోదర్‌రెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా అవకాశాలు కల్పించి కాపాడుకుటుందని అన్నారు. సోనియాగాంధ్యీ, రాహుల్ గాంధీ, మల్లీకార్జున ఖర్గేలకు దామోదర్‌రెడ్డిపై అభిమానం ఉందని, రాహుల్‌గాంధీ సంతాపాన్ని స్వయంగా లేఖ ద్వారా రాంరెడ్డి సర్వోత్తంరెడ్డికి రాశారని తెలిపారు. దామోదర్‌రెడ్డి కుటుంబానికి ఏఐసీసీ అన్ని విధాలుగా అండగా ఉటుందని, గాంధీ కుటుంబం దామోదర్‌రెడ్డి కుటుంబానికి సహాయం చేస్తుందని తెలిపారు. ఫ్లోరైడ్ ప్రాంతమైన నల్లగొండ జిల్లాలో గోదావరి జలాలు తీసుకరావడానికి ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని ఒప్పంచి నీళ్లు తీసుకొచ్చిన ఘనత రాంరెడ్డి దామోద్‌రెడ్డి దని అన్నారు. ఎస్సారెస్పీ స్టేజ్%-%2 కాలువకు ఆర్డీఆర్ ఎస్సారెస్పీ%-%2 కాలువగా నామకరణం చేస్తున్నట్లు ప్రజల హర్షద్వానాల మధ్య ప్రకటించారు. ఆర్డీఆర్ ఎస్సారెస్పీ %-%2 కాలువగా నామకరణ%శీ% చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల్లో జీవో విడుదల చేస్తుందని తెలిపారు. రాంరెడ్డి దామోదర్‌రెడ్డి లేని లోటు తీర్చలేదని, ఎస్సారెస్పీ%-%2కు ఆర్డీఆర్ పేరు పెట్టడమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అని, ఆయన త్యాగానికి, కష్టానికి గుర్తింపు అని అన్నారు.భారతదేశ మొట్టమొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా కరీంనగర్, వరంగల్ ప్రాంతాలకు నీళ్లు ఇచ్చారని, ఈ క్రమంలో నల్లగొండ ప్రాంతాన్ని పట్టి పీడిస్తున్న ఫ్లోరైడ్, కరువు ఎడారి ప్రాంతమైన జిల్లాకు గోదావరి జలాలు తేవడానికి దామోదర్‌రెడ్డి కృషి చేశారని అన్నారు. దామోదర్ రెడ్డి సంస్మరణ సభకు జిల్లా ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ స్పీకర్ రాంచందర్‌నాయక్, నల్లగొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి, సీపీఐ పార్టీ శాసన సభాపక్ష నేత కూనంనేని సాంబశివరావు, ప్రభుత్వ వీప్ బీర్ల ఐలయ్య, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, మాజీ ఎంపీ హన్మంతరావు, ఎమ్మెల్యేలు మందుల సామేలు, ఉత్తమ్‌పద్మావతి, వేముల వీరేశం, బాలునాయక్, మట్టా రాఘమయి, ఎమ్మెల్సీలు శంకర్‌నాయక్, అద్దంకి దయాకర్, నెల్లికంటి సత్యం, రాష్ట్ర పైనాన్స్‌కమిషన్ సభ్యులు సంకేపల్లి సుధీర్‌రెడ్డి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న, మహిళామహిళా తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు,కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్ చక్రం రాజేశ్వరరావు సంకేపల్లి కొండల్ రెడ్డి,గుడిపాటి నరసయ్య ఆకుల బుచ్చిబాబు తోడుసు లింగయ్య, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితదిరులు పాల్గొన్నారు.

# దొంతి మాధవ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి





**వరంగల్ అక్టోబర్ 12 నమస్తే హైదరాబాద్** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తల్లి దొంతి కాంతమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు.
ఈ నేపథ్యంలో జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి హన్మకొండలోని సర్క్యూట్ హౌస్ వద్ద ఉన్న మాధవ రెడ్డి నివాసానికి వెళ్లి కాంతమ్మ చిత్ర పటానికి నివాళులర్పిచి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు తరువాత ఆయన దొంతి మాధవ రెడ్డి పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.


# మద్యం దుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానం

## ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారి అనిత



**జనగామ (నమస్తే హైదరాబాద్)** :జనగామ జిల్లాలోని 50 మద్యం దుకాణాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారి అనిత తెలిపారు.
01 ఎస్. టి. సామాజిక వర్గానికి కేటాయించగా, ఎస్సీ సామాజిక వర్గానికి 05, గౌడ సామాజిక వర్గానికి 13 కేటాయించగా, 31 జనరల్ కేటగిరి క్రింద ఉన్నాయన్నారు.
ఆసక్తిగల దరఖాస్తుదారులు ఎలాంటి ఒత్తిడి లేకుండా నిర్భయంగా దరఖాస్తు చేసుకోవచ్చని ఏదైనా మద్యం దుకాణానికి తక్కువ దరఖాస్తులు వచ్చినచో ఆర్. సి. నోటిఫికేషన్ జారీ చేస్తామని, ఎలాంటి సందేహాలు ఉన్నా డి. పి. ఈ. ఓ. జనగామ గారిని ను సంప్రదించాలని, సందేహాలను నివృత్తి చేసుకోగలరని తెలియజేశారు.

# తేజ రెడ్డీస్ డెర్మటాలజీ & కాస్మటాలజీ క్లినిక్ ప్రారంభం





**హనుమకొండ అక్టోబర్ 12 నమస్తే హైదరాబాద్** హనుమకొండ నూతనంగా ఏర్పాటు చేసిన క్లినిక్‌ను ముఖ్యఅతిథిగా జనగామ %మీూా% పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా %మీూా% పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యరంగంలో యువ వైద్యులు సేవలు అందించడం సమాజానికి ఎంతో అవసరం అని, డాక్టర్ %ఎ%. సాయి తేజ రెడ్డి ఆధునిక వైద్యసదుపాయాలతో ప్రజలకు మేలు చేసేలా ఈ హాస్పిటల్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు.డాక్టర్ %ఎ%. సాయి తేజ రెడ్డి , జనగామ %మీూా% పల్లా రాజేశ్వర్ రెడ్డి సోదరి పల్లా సుజనా మరియు %ఎ.ఎ%. రమణ రెడ్డి కుమారుడు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు మరియు వైద్య రంగ ప్రముఖులు పాల్గొన్నారు.

# బ్రహ్మాండంగా బ్రహ్మోత్సవాలు..



**నమస్తే హైదరాబాద** ఆత్రేయపురం, అక్టోబరు 12 కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు మూడో రోజు ఆదివారం బ్రహ్మాండంగా నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులు పాల్గొని తరించారు. ఉద యం స్వామివారిని వసంత మండపంలో సర్వాం గ సుందరంగా అలంకరించిన వేదిక వద్దకు తో డ్కొని వచ్చి వైఖానస శాస్త్ర ప్రకారం ఖండవల్లి రాజేశ్వరవరప్రసాదాచార్యులు బ్రహ్మత్వంలో వేదపడింతులు, అర్చకులు బ్రహ్మోత్సవ పూజలను నిర్వహించారు. ఉదయం 9.10 గంటలకు విశ్వక్సేన పూజ, పుణ్యహవచనము, పంచామృత మండపారాధన, మహాసప్ననము, హోమములు, దుష్టగ్రహా పరిహారార్థం మహాసుదర్శన హోమం, వేదమంత్రా ల సాక్షిగా నిర్వహించారు. అనంతరం మేళతాళ మంగవాయిద్యాలతో తోమాల ఆలయ ప్రదక్షిణ నిర్వహించారు. అనం తరం స్వామివారికి సమర్పించి తోమాల సేవను నిర్వహించారు. కేరళవాయిద్యాలు, కోలాట ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సాయంత్రం స్వస్తివచనం ప్రధాన హోమములు, విశేష అర్చన, చతుర్వేద స్వస్తి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకట్రాజు, డిప్యూటీ కమిషనరు నల్లం సూర్యచక్రధరరావు దంపతులు పాల్గొన్నారు. మిరుమిట్లు గొలిపే విద్యుత్‌శోభగుల నడుమ శ్రీవారు కోదండరామ అలంకరణలో అలంకృతుడై హనుమత్‌వాహనం పై తిరువీధుల్లో వివిధ కళాకారుల ప్రదర్శనల నడుమ విహరించి కృపాకటాక్షాలు అందించారు.

# జర్నలిస్టు రమణయ్యకు రజక సంఘసన్మానం



**నమస్తే హైదరాబాద్ :** సీనియర్ జర్నలిస్టు వార్త రిపోర్టర్ కామేపల్లి రమణయ్యను ఆదివారం కందుకూరులో రజక ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రజకపాలెం రామాలయ ప్రాంగణంలో రజక ఉద్యోగుల సంఘ సమావేశం ఆదివారం జరిగింది. రజక సంఘం అధ్యక్షుడు కొచ్చర్ల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పొగాకు బోర్డు విశ్రాంత ఉద్యోగి భీమవరపు బుచ్చయ్య,ఉపాధ్యాయ సంఘం రాష్ట్రనేత కండ్లగుంట మోహన్ రావులు ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు రమణయ్య సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఈ మేరకు ఇటీవల వార్త యాజమాన్యం నెల్లూరులో ధ్రువీకరించి సన్మానించడం హర్షించదగ్గ పరిణామమన్నారు. తదుపరి జర్నలిస్టు రమణయ్యను రజక ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పలువురు ఉద్యోగులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సమావేశ అనంతరం సంఘ అభివృద్ధి పునర్నిర్మాణము తదితర అంశాల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నేతలు యల్లమందయ్య, భీమవరపు వెంకటేశ్వర్లు, కొచ్చర్ల మాల్యాద్రి, కొచ్చర్ల రవి, పి బాలకృష్ణ, కండ్లగుంట శ్రీనివాసులు, లెక్చరర్ బాబురావు, కొచ్చర్ల మాలకొండయ్య,విశ్రాంత ఉద్యోగులు కొచ్చర్ల శ్రీనివాసులు పోలిచెర్ల బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంటెస్ట్ కార్పోరేటర్



**కాజీపేట, అక్టోబర్ 12 (నమస్తే హైదరాబాద్)** గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ మడికొండ, ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని 46 డివిజన్ కాంటెస్ట్ కార్పోరేటర్ వస్కుల శంకర్, డివిజన్ అధ్యక్షుడు వస్కుల నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సూచనల వరకు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలను వేయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జాంబవ సంఘం నాయకులు నమిండ్ల ప్రభాకర్, పుల్ల వంశీ, అంగన్వాడి స్టాఫ్, ఆశ వర్కర్ సిబ్బంది, పాల్గొన్నారు.

## చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన నేర్ధం భాస్కర్ గౌడ్



**ఉప్పల్, అక్టోబర్ 12 (నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ లోని బీరప్ప గడ్డ కేంద్రంలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కేంద్రంలో నేర్ధం బాలయ్య భాగ్యలక్ష్మి సేవా సంస్థ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్ చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో అనే మహమ్మారిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా పాలుపంచుకోవాలని, ఒక్క చిన్నారికి కూడ పోలియో చుక్కలు మిస్సవకుండా చూసుకోవాలని ఆవె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో నిర్వాహకులు అనురాధ, వారిని బృందం చిన్నపిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి దశదిన కర్మలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, అక్టోబర్ 12 ( నమస్తే హైదరాబాద్):** మాజీ మంత్రివర్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ సందర్భంగా రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు..

### పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్



**వేండివల్లి (నమస్తే హైదరాబాద్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం వైద్య ఆరోగ్యశాఖ చేపట్టినటువంటి పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని పి ఎం సి రెండో డివిజన్లోని పంచవటి కాలనీ రోడ్ నెంబర్ వన్ లో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభించిన స్థానిక మాజీ కార్పొరేటర్ కేతావత్ సుభాష్ నాయక్, మరియు కాలనీ అధ్యక్షులు మని రామ్ నాయక్ పంచవటి కాలనీ టెంపుల్ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్లు కాలనీ ప్రధాన కార్యదర్శి అంజి మరియు వైద్య ఆరోగ్యశాఖ నర్స్ రాణి వార్డ్ ఆఫీసర్ గోవింద్ మరియు కాలనీవాసులు, ప్రజలు, పిఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మల్లికార్జున నగర్ కాలనీవాసులు, నేతలు

### – మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో





**ఉప్పల్, అక్టోబర్ 12 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారం తో మల్లాపూర్ డివిజన్ లో ని మల్లికార్జున్ నగర్ కాలనీ లో ని నూతన బాక్స్ డ్రెన్ లైన్ కు సుమారు 60 లక్షల రూపాయల నిధులు మంజూరైన సందర్భంగా మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతురి రాజు గౌడ్, మక్తల బాలరాజ్, పర్వతాలు, ముజీబ్, జానీ భాయ్, శ్రీనివాస్, ఎస్ వి. కిట్టు, ధనంజనేయులు, ఫసీదుదెన్, సతీష్, శైలజ, సోనీ, సాయి, టిల్లు, మధు యాదవ్, ప్రణీత్ రెడ్డి, వినేష్ యాదవ్, ఫారుజ్ యాత్ కాంగ్రెస్ నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## హబ్సిగూడ లో పల్స్ పోలియో కేంద్రాలను సందర్శించి చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన కంది శ్రవణ్ కుమార్ రెడ్డి





**ఉప్పల్, అక్టోబర్ 12 ( నమస్తే హైదరాబాద్):** ఈరోజు హబ్సిగూడ గాంధీ గిరిజన బస్తి కమిటీ హాల్ లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని సందర్శించిన మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్ , డివిజన్ ప్రధాన–కార్యదర్శి దేవాదాయ ధర్మాదాయశాఖ డైరెక్టర్ ధర్మేంద్ర నాయక్(ధర్మా),సీనియర్ నాయకులు రాజు నాయక్ ,హబ్సిగూడ డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండురాజన్న , డివిజన్ కార్యదర్శి సుమన్ నాయక్, లింగా నాయక్, ఆశావర్కర్లు లక్ష్మి , ఆర్.పి. సరిత తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్, అక్టోబర్ 12 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ లోని పలు కాలనీలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాలను సందర్శించిన గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి చిన్నారి ఆరోగ్యం సమాజ భవిష్యత్తు. 0 నుండి 5 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతి బాలబాలికకు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించడం ప్రతి తల్లిదండ్రుల ప్రాథమిక బాధ్యత అని తెలిపారు.పోలియో అనే మహమ్మారిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా పాలుపంచుకోవాలని, ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్సవకుండా చూసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కావడానికి వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, వాలంటీర్లు, స్థానిక కమిటీ సభ్యులు సమన్వయంతో కృషి చేస్తున్నారని అభినందనలు తెలిపారు.

# విత్తన గిడ్డంగి రెడీ త్వరలోనే ప్రారంభం

**( నమస్తే హైదరాబాద్)**చోడవరం, అక్టోబరు 12 గత వైసీపీ ప్రభుత్వంలో పునాదులకే పరిమితమైన గంధవరంలోని విత్తన గిడ్డంగి, విత్తన శుద్ధి కేంద్రం నిర్మాణం కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నరలో పూర్తయింది. ప్రస్తుతం ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఈ కేంద్రం ద్వారా ఉమ్మడి జిల్లా రైతాంగానికి అవసరమైన విత్తనాలు సరఫరా కానున్నాయి. ఉమ్మడి జిల్లాలో రైతాంగానికి అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉంచే లక్ష్యంతో 2018లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం గంధవరంలో విత్తన గిడ్డంగి, విత్తన శుద్ధి కేంద్రం నిర్మాణానికి అనుమతి ఇవ్వడంతో పాటు 5 ఎకరాల స్థలం కేటాయించింది. అయితే ఆ తరువాత వైసీపీ అధికారంలోకి రాగా, 2020 జూలై నెలలో అప్పటి వ్యవసాయశాఖ మంత్రి కన్నబాబు, మంత్రి అవంతి శ్రీనివాస్, ఎంపీ విజయసాయిరెడ్డిలు ఈ కేంద్రం నిర్మాణానికి ఆర్భాటంగా శంకుస్థాపన చేసి శిలాఫలకం వేశారు. తరువాత పునాదుల స్థాయిలోనే నిలిచిపోయినా పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు పర్యవేక్షణలో నిర్మాణ పనులు శరవేగంగా సాగాయి. ఎట్టకేలకు ఈ గిడ్డంగిని పూర్తి చేశారు. ఈ కేంద్రం ప్రారంభమైన తరువాత విజయనగరం వెళ్లనవసరం లేకుండానే అనకాపల్లి జిల్లాతో పాటు అల్లూరి, విశాఖ జిల్లాలకు సైతం గంధవరం నుంచే విత్తనాలు సరఫరా కానున్నాయి. ఉమ్మడి జిల్లా వాతావరణానికి అనుకూలమైన వరి విత్తనాలను ఈ ప్రాంతంలో ఉత్పత్తి చేసి, ఈ కేంద్రం ద్వారా రైతులకు పంపిణీ చేయనున్నారు.

అనుమతి వచ్చిన వెంటనే ప్రారంభం

– కేపీ నాగసాయిబాబు. జిల్లా మేనేజర్, రాష్ట్ర విత్తనాభివృది? సంస్థ

విత్తన గిడ్డంగి నిర్మాణ పనులు పూర్తయ్యాయి. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ఈ గిడ్డంగిని ఆ శాఖ అధికారులు మా సంస్థకు అప్పగించాల్సి ఉంది. ఈ ప్రక్రియ ఈ నెలలో పూర్తికానుంది. ఉన్నతాధికారుల నుంచి అనుమతి వచ్చిన తరువాత కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ గిడ్డంగి ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తాం. పనులన్నీ పూర్తయినందున ఇక ప్రారంభోత్సవమే మిగిలింది. ఈ నెలాఖరుకు లేదా వచ్చే నెలలో దీనిని ప్రారంభించే అవకాశం ఉంది.

## పోలియో కేంద్రాలు పరిశీలిస్తూ, చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, అక్టోబర్ 12 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ డివిజన్ శాంతి నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన పల్స్ పోలియో పలు కాలనీ లో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను సందర్శించి కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 5సంవత్సరాల లోపు పిల్లలకు తల్లిదండ్రులు తప్పకుండ రెండు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. తద్వారా పోలియోను అంతమోదించి పోలియో రహిత దేశాన్ని నిర్మిద్దామని ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎస్ సి సెల్ అధ్యక్షుడు లింగంపల్లి రామకృష్ణ,సల్ల ప్రభాకర్ రెడ్డి,జనరల్ సెక్రటరీ తుమ్మల దేవి రెడ్డి ,అల్వాల భాస్కర్, కట్టపల్లి విజయ్ కుమార్ గుప్తా,జనగాం రామకృష్ణ, అలుగుల అనిల్ కుమార్, కుషాంగాల్లా సతీష్,సతీష్,మహిళ నాయకులు రూతమ్మ ,మహిళ అధ్యక్షులు రేణుక , కవిత నతదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు వేయిద్దాం-పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం:ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, అక్టోబర్ 12 ( నమస్తే హైదరాబాద్):** పోలియో చుక్కలు వేయిద్దాం,పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ జరిపోతుల ప్రభుదాస్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయిద్దాం అని పోలియోరహిత సమాజాన్ని నిర్మిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సౌసిల్య రాణి, మానసి, రుత్విక , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాంసుందర్, సూపర్వైజర్లు పండరయ్య, యాదమ్మ, ప్రమీల, శశిధర్ రెడ్డి, ఫార్మసిస్ట్ నగేష్ , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర మైనారిటీ నాయకులు బద్రుద్దీన్, సీనియర్ నాయకులు ఏదుళ్ల కొండల్ రెడ్డి, మాస శేఖర్, పిల్లి నాగరాజ్, నిరంజన్, రామ్ రెడ్డి, సుక్క కిరణ్, పి హెచ్ సి అధికారులు ఆశా వర్కర్లు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్కు స్థలం కబ్జా అంటూ తనపై చేసిన ఆరోపణలు అవాస్తవం: ప్రతాప్ సింగ్

**-కాలనీ వాసుల్లో చిచ్చు పెడుతున్న రాజకీయ నాయకులు**

**-గత మూడు దశాబ్దాలుగా ఓం విహారి కాలనీ అభివృద్ధికి పాటుపడ్డా...**



**మేడిపల్లి,నమస్తే హైదరాబాద్:** మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి సర్వే నెం: 102 లోని ఓం విహార్ కాలనీ లేఔట్ లో పేర్కొన్న సుమారు 730 గజాల పార్క్ స్థలం కేటాయించడం జరిగిందని, ఇందులో గత కొన్ని సంవత్సరాలుగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గణేష్ నవరాత్రి ఉత్సవాలు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు కాలనీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, ఓం విహార్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ 1109/2002 ఏర్పాటు చేసుకొని కాలనీ సంక్షేమ, కాలనీ అభివృద్ధి మౌలిక వసతులను కమిటీ ద్వారా ఎన్నో సాధించుకున్నామని అధ్యక్షుడు గుగులోత్ ప్రతాప్ సింగ్ తెలిపారు.2019లో తాను అధ్యక్షుడు అయిన తర్వాత ఎన్నో ఆధ్యాత్మిక సాంఘిక కార్యక్రమాలు నిర్వహించామని పార్కు స్థలాన్ని సంరక్షిస్తూ దాని అభివృద్ధికి కృషి చేశానని తెలిపారు. నేడు కొంతమంది రాజకీయ స్వలాభానికై కాలనీవాసుల మధ్య చిచ్చు పెడుతూ 122 / 2020 ఓం విహార కాలనీ నూతన కమిటీ ఏర్పాటు చేసుకొని, కొంతమంది కాలనీవాసుల మధ్య విభేదాలు సృష్టిస్తూ ఏకపక్ష నిర్ణయంతో కాలనీలోని పార్క్ స్థలాన్ని వారి కబంధ హస్తాల్లోకి తీసుకొని, కమిటీని విచారించకుండా చేసే పనులను ప్రశ్నించిన తనపై దాడికి చేయబడమే కాకుండా, అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. తాను ఒక గిరిజన బిడ్డనిని అధ్యక్ష పదవిలో ఉండడం జీర్ణించుకోలేక కొంత మంది రాజకీయ నాయకుల అండదండలతో పార్క్ స్థలాన్ని కబ్జా చేస్తున్నానంటూ తనపై బురదజల్లే ప్రయత్నం చేయడమే కాకుండా తన పై దాడికి పాల్పడడం మరియు వ్యక్తిగత ఉద్యోగ విషయాల్లో జోక్యం చేసుకొని తన పరువుకు భంగం కలిగే విధంగా వ్యవహరిస్తున్నవారిపై ప్రతాప్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓం విహార్ కాలనీలోని సంరక్షణ లక్ష్యం... ఓం విహార కాలనీ అభివృద్ధి, పార్కుల సంరక్షణ తన లక్ష్యమని తనపై ఎంతమంది ఎన్ని ఆరోపణ చేసిన కాలనీవాసుల మధ్య ఉంటూ కాలనీ అభివృద్ధి, పార్కుల సంరక్షణ మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. కాలనీ వారంతా ఒక కుటుంబంగా సోదర భావంతో ఉండాలని, కాలనీ వ్యవహారాల్లో రాజకీయం చేయొద్దని అన్నారు.

## ప్రధాని పర్యటన ఏర్పాట్లలో అధికారులు నిమగ్నం

**పదుల సంఖ్యలో ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు**

**రంగంలోకి దిగిన కేంద్ర, రాష్ట్రస్థాయి బలగాలు**

**నేటి సాయంత్రానికి పనులు పూర్తయ్యే అవకాశం**



**నమస్తే హైదరాబాద్ :** ఈ నెల 16న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్నూలు, నంద్యాల జిల్లాల పర్యటన నేపథ్యంలో అధికారులు బిజీగా మారారు. ఓ వైపు అధికారులు, మరో వైపు కూటమి నాయకులు ఎవరికి వారు సమీక్షలు, సమాలోచనలు చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రస్థాయి అధికారులు కర్నూలులో మకాం వేశారు. కేంద్ర బలగాలు మూడు రోజుల నుంచి నల్లమల అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టాయి. కర్నూలు నగరాన్ని సైతం జల్లెడ పడుతున్నాయి. టీడీపీ, జనసేన, బీజేపీ కీలక నాయకులు తమ నేతలతో సమీక్షలు, జనసమీకరణపై దృష్టి పెట్టారు. ఐపీఎస్, ఐఏఎస్ అధికారులతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర అధికారులు పనులను పర్యవేక్షిస్తున్నారు. ఆదివారం కర్నూలు, నంద్యాల కలెక్టర్లు డాక్టర్ సిరి, రాజకుమారి, డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్, ఎస్పీలు విక్రాంత్ పాటిల్, సునీల్ షెరాన్ ఉదయం నుంచే ప్రధాని పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. అనుకున్న సమయానికి పనులు పూర్తి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు శ్రమిస్తున్నారు. సోమవారం సాయంత్రానికి పనులన్నీ పూర్తి చేసి ఆయా వేదికలు, ప్రదేశాలను ఎస్పీజీ, కేంద్ర బలగాలకు అప్పజెప్పేందుకు అధికారులు సిద్ధమయ్యారు.

ప్రధాని ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి టీజీ భరత్

ఓర్వకల్లు/ కర్నూలు అర్బన్, అక్టోబరు 12 ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్నూలు జిల్లాలో పర్యటన సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమల, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పరిశీలించారు. ఆదివారం మండలంలోని నన్నూరు గ్రామ సమీపంలో టోల్‌గేటు వద్ద ఉన్న రాగమయూరి సభా ప్రాంగణం ఏర్పాట్లను పరిశీలించి జరుగుతున్న పనులు, పెండింగ్‌లో ఉన్న పనులను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 16న శ్రీశైలంలో మల్లికార్జున స్వామి, భ్రమరాంబ అమ్మవారి దర్శనానంతరం కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేసిన బహిరంగసభకు వస్తారన్నారు. సభకు హాజరు కావడంతో వర్చువల్ విధానం ద్వారా వివిద ప్రాజెక్టుల శంకుస్థాపన, ప్రారంభోత్సవం కార్యక్రమాలు ఉన్నాయన్నారు. ఇప్పటికీ ఏర్పాట్లు కూడా దాదాపు పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాని ఏర్పాట్లలో అధికారులు సమన్వయంతో పని చేసి పనులను పూర్తి చేయాలన్నారు. మంత్రి వెంట ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, టీడీపీ యువ నాయకుడు సోమిశెట్టి నవీన్, పుసులూరు ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన పూర్తి చేయండి

కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

ఓర్వకల్లు, అక్టోబరు 12 ప్రధానమంత్రి ఉమ్మడి జిల్లా పర్యటన సందర్భంగా పెండింగ్‌లో ఉన్న ఏర్పాట్లను సోమవారం సాయంత్రంలోపు పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జిల్లా పర్యటన సందర్భంగా నన్నూరు టోల్‌గేటు వద్ద ఉన్న రాగమయూరి వద్ద సభాప్రాంగణం, హెలిప్యాడ్ ఏర్పాట్లను కలెక్టర్‌తో పాటు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సభా ప్రాంగణం, హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలిస్తూ ప్రధాని వచ్చే దారిలో పనులను పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐఏఎస్ అధికారులు భరత్‌గుప్తా, మౌర్యమాన్ పటేల్, ఆదర్శ రాజేంద్రన్, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, చల్లా కళ్యాణి, భావన, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశీ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఓర్వకల్లు, అక్టోబరు 12 ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనను విజయవంతం చేయాలని టీడీపీ శ్రేణులకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో ఓర్వకల్లు మండల పరిధిలోని నన్నూరు గ్రామ సమీపాన గల టోల్‌గేటు వద్ద రాగమయూరి సభా ప్రాంగణం ఏర్పాట్లను అధికారులు, టీడీపీ నేతలతో కలసి పరిశీలించారు. ప్రధాని పర్యటనను జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మౌలిక సదుపాయాలు, వాహన సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు బీటీ నాయుడు, భూమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎంపీ నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి, నంద్యాల టీడీపీ జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, డీసీఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్, టీడీపీ జిల్లా ఇన్‌చార్జి తిక్కారెడ్డి, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్, మంతెన సత్యనారాయణ రాజు, మీడియా కోఆర్డినేటర్ బి.వెంకటరాముడు, కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి, నాయకులు ఉన్నారు.

# విద్యుత్ వినియోగదారులకు శుభవార్త



**అదనపు లోడును 50 శాతం రాయితీతో క్రమబద్ధీకరణ చేసుకునే అవకాశం**

**నమస్తే హైదరాబాద్ :**కల్లూరు, అక్టోబరు 12 గృహ విద్యుత్ వినియోగదారులు వాడుకుంటున్న అదనపు లోడును 50 శాతం రాయితీతో క్రమబద్ధీకరణ చేసుకునేందుకు కూటమి ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. తొలుత మార్చి 1 నుంచి జూన్ 30 వరకు దరఖాస్తులకు ఏపీఎస్‌పీడీసీఎల్ (డిస్కం) ఆహ్వానించింది. వీలైనంత ఎక్కువ మందికి లబ్ది చేకూర్చాలన్న ఉద్దేశంతో రెండో ధపా డిసెంబరు 30 వరకు గడువు పొడిగించింది. వినియోగదారులు సద్వినియోగం చేసుకుంటే అదనపు చార్జీల బెడద ఉండదని, డెవలప్‌మెంట్ చార్జీల్లో 50 శాతం రాయితీ ఇస్తూ ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఎస్ఈ ప్రదీప్ కుమార్ తెలిపారు. జిల్లాలోని కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు డివిజన్ల పరిధిలోని ప్రజలుఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.

గణనీయంగా పెరిగిన విద్యుత్ వినియోగం

జిల్లాలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోంది. దాంతో లోడు క్రమబదీకరించకుండా వాడుకుంటున్న వినియోగదారులను గుర్తించి అధికారులు జరిమానా విధిస్తున్నారు. చాలా మందికి ఇంటి విద్యుత్ కనెక్షన్ లోడు ఎంతో తెలియదు. దరఖాస్తు సమయంలో నమోదు చేసిన లోడ్ కంటే... ఏసీ, వాషింగ్ మిషన్, రిఫ్రిజిరేటర్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగంతో అదనపు వినియోగంతో ట్రాన్స్‌ఫార్మర్లపై భారం పడుతోంది. ఫలితంగా లోవోల్టేజీ, సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది.

స్వచ్ఛందంగా ముందుకొస్తేనే..

జిల్లాలో 6.54 లక్షల గృహ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో 30శాతం లోడు క్రమబద్ధీకరించుకోవాల్సి ఉంది. విద్యుత్ అధికారుల బృందాలు తనిఖీ చేసి, అదనంగా ఎంత లోడు వాడుతున్నారో నమోదు చేస్తారు. ఆ మొత్తానికి నగదు చెల్లించాలని నోటీసులిస్తారు. కిలోవాట్‌కి రూ.2వేల చెల్లించాల్సి ఉంటుంది. దీంతో పునఃపరిశీలనకు కొందరు అర్జీలు పెట్టుడం, మరికొందరు రుసుం చెల్లించడంలో జాప్యం చేస్తున్నారు. వినియోగాదరులు లోడు క్రమబద్ధీకరణకు స్వచ్ఛందంగా ముందుకొస్తే అవసరమైన చోట ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసేందుకు అవకాశముంది. అదనపు లోడును రాయితీతో క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం పెంచిన గడువును వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కర్నూలు జిల్లా ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈ ఆర్.ప్రదీప్‌కుమార్ తెలిపారు.

మొదటి దశలో..

మార్చి 1 నుంచి జూన్ 30 వరకు 728 కిలోవాట్లకు 353 మంది గృహ విద్యుత్ వినియోగదారులు కనెక్షన్లకు అదనపు లోడు క్రమబద్ధీకరించుకున్నారు. తద్వారా విద్యుత్ సంస్థకు రూ.8.73 లక్షలు ఆదాయం వచ్చింది.

ఫీజు వివరాలు అదనపు కిలోవాట్‌కు సెక్యూరిటీ డిపాజిట్‌గా ప్రభుత్వం రూ.200 నిర్ణయించింది. అలాగే డెవలప్‌మెంట్ చార్జీలను రాయితీతో కొంత నగదు చెల్లించాల్సి ఉంది. కిలోవాట్లు పరిగేకొద్దీ రుసుం పెరుగుతుంది. ఒక కిలోవాట్‌కు సాధారణంగా దరఖాస్తు పీజు రూ.50, డిపాజిట్ రూ.200. డెవలప్‌మెంట్ చార్జీ రూ.వెయ్యి చెల్లించాల్సి వస్తుంది. ఇలా ఎన్ని కిలోవాట్ల వరకు లోడు పెంచుకోవాలనుకుంటే దరకాస్తు పీజు మినహా అన్ని రెట్టింపు చెల్లించాల్సి వస్తుంది. డెవలప్‌మెంట్ చార్జీలకు మాత్రమే రాయితీ వర్తిస్తుందని అధికారులు సూచిస్తున్నారు.

# 1 నుంచి కర్నూలు ఉత్సవ్ తొలిసారిగా వారం రోజుల పాటు రాష్ట్ర అవతరణ సంబరాలు



**నమస్తే హైదరాబాద్ :** కర్నూలు కల్చరల్, అక్టోబరు 12 ఉమ్మడి కర్నూలు జిల్లాలోని చారిత్రక వైభవం, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సాహిత్య అంశాలను మేళవిస్తూ వారం రోజుల పాటు 'కర్నూలు ఉత్సవ్' పేరిట భారీ కార్యక్రమానికి టీజీవీ కళాక్షేత్రం సంకల్పించింది. ఆంధ్రరాష్ట్ర అవతరణ సందర్భంగా నవంబరు ఒకటో తేదీ నుంచి 7వ తేదీ వరకు వారం రోజుల పాటు టీజీవీ కళాక్షేత్రంలో ఆధ్వర్యంలో 'కర్నూలు ఉత్సవ్' నిర్వహిస్తున్నట్లు కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య తెలిపారు. ఆదివారం కళాక్షేత్రంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో పలు వివరాలను వెల్లడించారు. మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేశ్, పారిశ్రామికవేత్త బీవీ రెడ్డి, విద్యాసంస్థల అధినేతలు రవీంద్ర, జి.పుల్లయ్య, మాంటిస్సోరి రాజశేఖర్ సూచనల మేరకు సాంస్కృతిక, చారిత్రాత్మక, సాహిత్య, జానపద అంశాలను వెల్లడించే విధంగా ఈ ఉత్సవానికి కార్యాచరణ రూపొందించామన్నారు. గతంలో కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఇలాంటి వేడుకలు జరగలేదని, ఇదే ప్రథమమని తెలిపారు. ఇందుకోసం డీఐజీ, కలెక్టర్, ఎస్పీల సహకారం తీసుకుంటామన్నారు. కర్నూలు ఖ్యాతిని పెంచేలా ఉన్న ఈ ఉత్సవాల్లో అధికారులు, ప్రభుత్వం కూడా పాలుపంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో కళాక్షేత్రం కార్యదర్శి సి.యాగంటీశ్వరప్ప, ప్రతినిధులు పి.రాజారత్నం, మహమ్మద్ మియా, గాండ్ల లక్ష్మన్న, ఎన్వీ రమణ, లక్ష్మీకాంతరావు, ఈశ్వరయ్య, చంద్రకంటి మద్దయ్య, పీపీ గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు ఉత్సవ్' ఇలా..

టీజీవీ కళాక్షేత్రంలో నవంబరు 1న సాయంత్రం పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళి, అనంతరం నగరంలోని నృత్య గురువుల ఆధ్వర్యంలో శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు.

నవంబరు 2న ఉమ్మడి జిల్లా కళాకారులతో జానపద నృత్య సంగీత ప్రదర్శనలు.

నవంబరు 3న ఉమ్మడి జిల్లాకు చెందిన కవులు, కవయిత్రులతో కవి సమ్మేళనం.

నవంబరు 4న ఉమ్మడి జిల్లా సాహిత్యవేత్తలు, రచయితలతో సాహిత్య సభ,

నవంబరు 5న 'ఆంధ్ర రాష్ట్ర అవతరణ–మొదటి రాజధాని కర్నూలు' అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు.

నవంబరు 6న అంతరించిపోతున్న తొలుబొమ్మలాట, బుర్రకథ, హరికథ ఇతర ప్రదర్శనలు నవంబరు 7న ఔత్సాహిక పౌరాణిక కళాకారులతో ఏకాంకిక నాటక ప్రదర్శనలు ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగుతాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలోని ప్రముఖుల ఛాయాచిత్ర ప్రదర్శన వారం రోజులు కళాక్షేత్రంలో కొనసాగుతుంది.

# భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సమాఖ్య చర్చాగోష్టి



**నమస్తే హైదరాబాద్ :** భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సమాఖ్య విజయవాడ నగర కమిటీ ఆధ్వర్యంలో అరండల్ పేటలో కామ్రేడ్ కాసాని గణేష్ బాబు అధ్యక్షతన చర్చాగోష్టి లో చర్చించవలసిన అంశాలను ఏఐసిటియు రాష్ట్ర కన్వీనర్ కామ్రేడ్ వి లక్ష్మీనారాయణ సోదాహరణంగా వివరించారు అనంతరం యం సిపిఐ ఉమ్మడి కృష్ణాజిల్లా కార్యదర్శి కామ్రేడ్స్ గొల్లపూడి ప్రసాద్ సహాయ కార్యదర్శి కలకోటి బసవయ్య గుంటూరుజిల్లా కార్యదర్శి బండారు శ్రీనివాసరావు కౌలు రైతుసంఘం గుడివాడ డివిజన్ కార్యదర్శి కొమ్మల సురేష్ గుంటూరు జిల్లా యూఎస్ఎఫ్ఐ కార్యదర్శి కూర జాన్ బాబు సందేశాలు ఇచ్చారు అనంతరం కామ్రేడ్ హరిరెడ్డి ప్రసాద్ రాఘవులు రామారావు తదితరులు ఎజెండాపై మాట్లాడారు చివరగా యం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ సమర్పణతో చర్చాగోష్ట ముగిసింది

# వారి భద్రతకు.. ఏదీ భరోసా? మౌలిక వసతుల కొరత

**నామమాత్రంగానే పారిశుధ్యం నిర్వహణ**

**చాలీచాలని మరుగుదొడ్లు..**

**శుద్ధ జలం అందని వైనం**

**ఏటా సీజనల్ వ్యాధుల దాడి**

**విద్యార్థుల చదువుతో పాటు వారి ఆరోగ్యాలు ముఖ్యమే..**

**ఉన్నతాధికారులు సమన్వయంతో పనిచేస్తేనే సత్ఫలితాలు**



**నమస్తే హైదరాబాద్ :** పార్వతీపురం, అక్టోబరు12: జిల్లాలోని గిరిజన విద్యాలయాలు.. సమస్యలకు కేంద్రాలుగా మారాయి. ఏటా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. వాతావరణం మారిన ప్రతిసారీ అనారోగ్యంతో ఆసుపత్రులకు క్యూకట్టేలా చేస్తున్నాయి. ఏటా వారు ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. తాజాగా కురుపాం గురుకులం ఘటనతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. పచ్చకామెర్లతో ఒకే పాఠశాలకు చెందిన గిరిజన బాలికలు ఆసుపత్రిపాలవడంతో మిగతా విద్యాలయాలపైనా అ?ధికారులు దృష్టి సారించారు. అయితే ఏదైనా సమస్య వచ్చేటప్పుడు స్పందించేకంటే ముందస్తుగా తగు చర్యలు తీసుకోవాల్సి ఉందని జిల్లావాసులు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థుల చదువులతో పాటు వారి ఆరోగ్యాలపై కూడా శ్రద్ధ వహించాలని తల్లిదండ్రులు సైతం కోరుతున్నారు. ఇదీ పరిస్థితి.. జిల్లాలో అనేక గిరిజన విద్యాలయాల్లో కనీస మౌలిక వసతులు కొరవడ్డాయి. చాలాచోట్ల విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు, బాత్‌రూములు లేవు.దీంతో రోజూ ఆరు బయటకు వెళ్లాల్సిన దుస్థితి. మరోవైపు సురక్షిత నీటి సౌకర్యం లేకపోవడంతో తరచూ రోగాల పావుతున్నారు. పరిసరాలు, వంట గదులు, భోజనశాల, ఆహార పదార్థాలు నిల్వ చేసే ప్రాంతాలు పరిశుభ్రంగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ప్రధానంగా వారిని వసతి సమస్య వేధిస్తోంది. పూర్తిస్థాయిలో గదులు లేకపోవడంతో సర్దుకోవాల్సి వస్తోంది. చదువుకున్న చోటే పడుకోవాల్సిను దుస్థితి నెలకొంది. కొన్ని చోట్ల పాఠశాలలు, గురుకులాలు, వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలకు ప్రహరీలు లేవు. తలుపులు, కిటికీలకు మెస్‌లు కూడా ఏర్పాటు చేయడం లేదు. దీంతో విద్యార్థులకు రక్షణ కొరవడింది. తాజా పరిణామాల నేపథ్యంలో కురుపాం గురుకుల పాఠశాల విషయానికొస్తే.. దీని స్థల ఎంపికతో పాటు పార్వతీపురం నుంచి కురుపాం తరలింపు వరకు ఎన్నో తప్పులు జరిగాయి. పాఠశాల నిర్వహిస్తున్న ప్రాంతం అనుకూలమైనదా లేదా అనే విషయంలో అప్పటి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. కురుపాంలో డ్రై ప్రాంతంలో స్థలం ఉన్నప్పటికీ ఒక మారుమూల ప్రాంతంలో ఓ ప్రైవేట్ వ్యక్తి నుంచి స్థలాన్ని కొనుగోలు చేసి పాఠశాల భవనాలు నిర్మించారు. విద్యార్థినులకు అవసరమైన తరగతి గదుల నిర్మాణం, వసతులు ఏర్పాటు చేయకుండానే అధికారులు పార్వతీపురం నుంచి ఆ పాఠశాలను కురుపాం తరలించారు. ఆ తర్వాత కూడా పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించలేదు. కనీసం మరుగుదొడ్లు కూడా సరిపడా కట్టించలేదు. అదనపు తరగతి గదుల కోసం గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రూ.5 కోట్లు మంజూరు చేశారు. ఇంతలోనే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. మరోవైపు ఆ పాఠశాలలో ఆర్‌వో ప్లాంట్ పైపులు దారుణంగా తయారయ్యాయి. కనీస నిర్వహణ లేకపోవడంతో దుమ్ము ధూళి పట్టి అధ్వానంగా మారాయి. ఈ నేపథ్యంలో తాగునీరు కలుషితం కావడం వల్లే బాలికలు జాండీస్ లక్షణాలతో ఆసుపత్రి పాల య్యారనే ప్రచారం విస్తృతంగా జరుగుతుంది. ఏదేమైనా 611 మంది విద్యార్థినులున్న ఆ విద్యాలయంలో పూర్తిస్థాయిలో భవనాలను నిర్మించి.. మెరుగైన వసతులు కల్పించాల్సి ఉంది. గిరిజన విద్యాలయాలన్నింటినీ ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించాల్సి ఉందని జిల్లావాసులు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థుల సంక్షేమంతో పాటు వసతుల కల్పనపైనా దృష్టి సారించాల్సి ఉందనే వ్యాఖ్యలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

# స్విమ్స్‌లో మెడికల్ మాఫియాకు బ్రేక్..!




**నమస్తే హైదరాబాద్ :** స్విమ్స్‌లో మెడికల్ మాఫియాకు బ్రేక్ పడనుంది. లాభాపేక్ష లేకుండా సొంతంగానే మెడికల్ షాపు నిర్వహించేలా టీటీడీ నిర్ణయం తీసుకోనుంది. ఆ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఛైర్మన్ బీఆర్ నాయుడు అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. గత వైసీపీ ప్రభుత్వంలో పులివెందుల పెత్తనం స్విమ్స్‌లో చాపకింద నీరులా పాకింది. శ్రీపద్మావతి ఆస్పత్రి వద్ద నామమాత్రపు అద్దెతో షాపును దక్కించుకుని లక్షలాది రూపాయలు ఆర్జించడంపై విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా సదరు షాపునకు టెండరు జరిగినప్పటికీ మాఫియా ఉచ్చులో నుంచి బయటకు రాలేకపోయింది. ఈ పరిణామాలపై 'ఆంధ్రజ్యోతి' పలుసార్లు కథనాలను ప్రచురించింది. ఈ క్రమంలో షాపును రద్దు చేసేందుకు టీటీడీ సిద్ధమైంది.మాఫియాకు షాక్

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జనఔషధి మెడికల్ షాపుల పేరిట అప్పటి టీటీడీ ఛైర్మన్లు వారి అనుచరులకు చెరో మెడికల్ షాపులు నామమమాత్రపు అద్దెకు కట్టబెట్టారన్న విమర్శలు వచ్చాయి. వాటిని రద్దుచేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేసింది. స్విమ్స్ ఓపీల వద్ద ఉండే షాపును రద్దుచేయగలిగారు గాని పద్మావతి ఆస్పత్రి వద్ద ఉన్న మెడికల్ షాపును మాత్రం కదిలించలేకపోయారు. టీటీడీ మూడుసార్లు టెండర్లు పిలిచింది. అసాధారణ నిబంధనలు పెట్టడం వలన టెండరులో పాల్గొనేందుకు ఎవరూ పెద్దగా ఆసక్తిచూపలేదు. తాజాగా ఆగస్టులో నాలుగోసారి టెండరు పిలిచారు. ఇందులో ఎక్కువ ధరకు కోట్ చేసిన ఇన్నోవేటివ్ ఫార్మా అధిక బిడ్డర్‌గా అర్హత సాధించింది. అయితే టెండరు జరిగి నెలరోజులు దాటినా అధిక బిడ్డర్‌కు కేటాయించకుండా మాఫియా అడ్డుకుంది. ఈ నేపథ్యంలో టీటీడీ ఛైర్మన్ నిర్ణయం అమల్లోకి వస్తే మాఫియాకు చెక్ పడినట్టేనని చెప్పుకోవచ్చు.

# ఐదేళ్లుగా నూజివీడువాసులను మురిపిస్తున్న కేంద్రీయ విద్యాలయం

**నూజివీడుకు మంజూరైన కేంద్రీయ విద్యాలయానికి సంబంధించి అడ్మిషన్లు ఎప్పుడు ప్రారం భం అవుతాయో.. అసలు నూజివీడుకు కేంద్రీయ విద్యాలయం మంజూరైందా? లేదా? అనే అను మానాలు నూజివీడు ప్రజల్లో రేకెత్తుతున్నాయి.**



**రూ.70 లక్షల వ్యయంతో తాత్కాలిక భవనాలు సిద్ధం**

**గత ప్రభుత్వంలో ఏడెకరాలు మంజూరు**

**నమస్తే హైదరాబాద్ :** నూజివీడుకు మంజూరైన కేంద్రీయ విద్యాలయానికి సంబంధించి అడ్మిషన్లు ఎప్పుడు ప్రారం భం అవుతాయో.. అసలు నూజివీడుకు కేంద్రీయ విద్యాలయం మంజూరైందా? లేదా? అనే అను మానాలు నూజివీడు ప్రజల్లో రేకెత్తుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కేంద్రీయ విద్యాలయం మంజూరైందని, ఈ మేరకు నూజివీడులో రాజీవ్‌గృహకల్పకు ఇచ్చిన 7 ఎకరాలను కేంద్రీయ విద్యాలయానికి కేటాయిస్తున్నట్టు రాష్ట్రప్రభుత్వం అప్పట్లో ప్రకటించింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభమవుతాయని చెబుతూ తాత్కాలిక భవనాలను ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. ఆమేరకు నాటి ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు నేతృత్వంలో రూ.70 లక్షలు మున్సిపల్ నిధులు ఖర్చు చేస్తూ నూజివీడు ఎంప్లాయిస్ కాలనీ లోని ఎంపీపీ పాఠశాలను నవీకరించారు. ఇదంతా జరిగి దాదాపు నాలుగేళ్లు గడిచింది. అయితే కేంద్రీయ విద్యాలయం ఏమైందో, అడ్మిషన్లు ఎప్పుడు ప్రారంభం అవుతాయో తెలి యని పరిస్థితి. తాజాగా నూజివీడు సబ్‌కలెక్టర్ కేంద్రీయ విద్యాలయానికి కేటాయించిన ప్రదేశంలో ఉన్న వృక్షాలను వేలం వేస్తే దాదాపు రూ.25 లక్షల వరకు ఆదాయం లభించవచ్చుని ఆశాభావం వ్యక్తం చేశారు. వీటితో కేంద్రీయ విద్యాలయానికి కేటాయించిన స్థలం అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉండడంతో కేంద్రీయ విద్యాలయంపై స్థానికుల్లో ఆశలు తిరిగి రేకెత్తాయి. అయితే ఆ సంస్థకు సంబంధించి ఉన్నతాధికారులు వచ్చి తాత్కాలిక భవనాలను, విద్యాలయానికి కేటాయించిన భూమిని పరిశీలించి వెళ్లడమే తప్ప విద్యాలయం ఎప్పుడు ప్రారంభవుతుందో చెప్పకపోవడం గమనార్హం.

# నూతన కమిటీ సభ్యుల ఎన్నిక



**నమస్తే హైదరాబాద్ :** భారతీనగర్, అక్టోబరు 12 పటమట హైస్కూల్ రోడ్లోని ది విజయవాడ టూ వీలర్స్ మెకానిక్ అండ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన కార్యాలయంలో ఆదివారం అసోసియేషన సభ్యుల సమావేశం జరిగింది. ఈసమావేశంలో అసోసియేషన నూతన కమిటీ సభ్యుల ఎన్నిక జరిగింది. నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడిగా ఎండి ఫీరోజ్, అధ్యక్షుడిగా ఎన. ఆంజనేయదాసు, ఉపాధ్యక్షుడిగా బి. వెంకటరమణ, కార్యదర్శిగా ఎండీ జానీ, కోశాధికారిగా ఇర్ఫాన బేగ్ ఎన్నికయ్యారు. మిగతా కమిటీ సభ్యులు యధావిధంగా కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు గౌరవ అధ్యక్షుడు ఎండి ఫిరోజ్ తెలిపారు. ఈ సమావేశంలో ది విజయవాడ టూ వీలర్స్ మెకానిక్ అండ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషనకు చెందిన 62 మంది సభ్యులు పాల్గొన్నారు.


# తగ్గిన సాగు జిల్లాలో 4.22లక్షల హెక్టార్లకు 3.46లక్షల హెక్టార్లలో..

కర్నూలు అగ్రికల్చర్, అక్టోబరు 12 : ఈసారి ముందస్తు వర్షాలు కురిశాయి. సాధారణ విస్తీర్ణం కంటే అధికంగా పంటలు సాగవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఈ అంచనాలు తారుమారై 18 శాతం పంటల సాగు తగ్గింది. ప్రస్తుత ఖరీఫ్‌లో 4,22,540 హెక్టార్లకు గానూ 3,46,495 హెక్టార్లలో మాత్రమే పంటలు సాగయ్యాయి. కేంద్ర ప్రభుత్వం పత్తికి మద్దతు ధర పెంచడంతో పత్తి సాగు రాష్ట్రంలోనే కర్నూలు జిల్లాలో ఎక్కువగా సాగైంది. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ మంగళవారంతో ముగిసింది. రైతులు వర్షాల నుంచి పంటలను కాపాడుకునేందుకు నానా కష్టాలు పడుతున్నారు.

పంటలు చేతికంటే సమయంలో.. పత్తి, వేరుశనగ, మొక్కజొన్న పంటలు చేతికందే సమయం ఆసన్నమైంది. నాలుగు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో పంటలు నీటి పాలై రైతులకు తీరని నష్టాన్ని మిగిల్చింది. పత్తి, మొక్కజొన్న, వేరుశనగ పంటలన్నీ ఇంకా నీళ్లలోనే ఉన్నాయి. పత్తి 2,19,636 హెక్టార్లు(94 శాతం) సాగైంది. పొగాకు గత సంవత్సరం రైతులకు తీరని, నష్టాన్ని మిగిల్చింది. దీంతో 2,890 హెక్టార్ల సాధారణ విస్తీర్ణం గానూ 1,767హెక్టార్లకు పరిమితమైంది. ఉద్యాన పంటలు ఈ ఖరీఫ్‌లో 63,397 హెక్టార్లలో సాగుకావాల్సి ఉండగా 23,486 హెక్టార్లలోనే సాగైంది. మిర్చి 36,222 హెక్టార్లకు గానూ కేవలం 5,540 హెక్టార్లకే పరిమితమైంది. ఉల్లి 16,577హెక్టార్లకు గానూ, 11,056 హెక్టార్లకు సాగుచేశారు. టమోటా 2,890హెక్టార్లకు గానూ 1,767 హెక్టార్లకు పరిమితమైంది. వేరుశనగ సాగు భారీగా తగ్గింది. 54,710హెక్టార్ల సాధారణ విస్తీర్ణానికి గానూ కేవలం 28,453హెక్టార్లకు పరిమిత మైంది.



# సినిమా



## అందుకే నా భర్తతో విడిపోయా.. బిగ్‌బాస్‌లోకి రావడానికి కారణమిదే: దివ్వల మాధురి

మూడో వైల్డ్ కార్డ్‌గా దివ్వెల మాధురి బిగ్ బాస్ హౌస్ లోకి ఎంట్రీ ఇచ్చింది దివ్వెల మాధురి. 'ఆకాశంలో ఆశల హరివిల్లు' అనే పాటతో ఎంట్రీ ఇచ్చిన ఆమె చిన్నప్పటి నుంచి తాను ఎదుర్కొన్న కష్టాలు, ఇబ్బందులను చెబుతూ ఎమోషనల్ అయ్యింది. 'ఇంటర్మీడియట్ లో ఉండగానే నాకు పెళ్లయిపోయింది. ముగ్గురు ఆడపిల్లలు పుట్టారు. కానీ మొదటి నుంచి భర్తతో నాకు అండర్ స్టాండింగ్ తక్కువ. అర్థం చేసుకోవడానికి చాలా ట్రై చేశాను. కానీ కుదర్లేదు. అందుకే మా ఆయనతో విడిపోవాల్సి వచ్చింది. గత నాలుగేళ్ల నుంచి మాత్రం శ్రీనివాస్ అంటే మాధురి, మాధురి అంటే శ్రీనివాస్‌గా జీవిస్తున్నాం. కానీ ప్రతిరోజూ సోషల్ మీడియాలో నా గురించి వస్తున్న కామెంట్స్ చూస్తుంటే చాలా ఇబ్బందిగా ఉంది. చివరికి నా కూతుళ్లను కూడా ట్రోల్ చేస్తున్నారు. జీవితంలో చాలా నెగెటివిటీని చూశాను. సమాజం ఒక వైపు, నేను మొత్తం ఒక వైపు అన్నట్లు సాగింది. నా గురించి నిజం తెలుసుకుంటారనే ఉద్దేశంతోనే బిగ్ బాస్ హౌస్ లోకి అడుగు పెడుతున్నాను' అని చెప్పుకొచ్చింది మాధురి.ఈ సందర్భంగా ప్రస్తుతం బిగ్ బాస్ హౌస్ లో ఉన్న కంటెస్టెంట్స్ లో ఎవరు బెస్ట్ అని నాగార్జున మాధురిని ప్రశ్నించగా ఇమ్మాన్యుయేల్ బెస్ట్ అని ఆన్సరిచ్చింది. ఇక మిగిలిన వాళ్లందరూ మాస్కులు పెట్టుకుని ఉంటున్నారని చురకలు అంటించింది. కాగా మాధురికి గోల్డెన్ బజర్ పవర్ స్టోన్ ఇచ్చారు. దీనిని ఉపయోగించి ఓ ఎలిమినేషన్‌ని రద్దు చేసే అవకాశముంది అని నాగార్జున చెప్పాడు. అయితే దీనిని ఎప్పుడు ఉపయోగించాలన్నది మాత్రం క్లారిటీ ఇవ్వలేదు.తనపై ఉన్న నెగెటివిటీని పోగొట్టుకోవడానికే బిగ్ బాస్ హౌస్ లోకి ఎంట్రీ ఇస్తున్నానని మాధురి చెప్పుకొచ్చింది. మరి ఆమె లక్ష్యం ఏ మేర నెరవేరుతుందో చూడాలి.. లెట్స్ వెయిట్ అండ్ సీ.. అంతకు ముందు మాధురికి ఆల్ ద బెస్ట్ చెబుతూ ఓ వీడియోను రిలీజ్ చేశారు దువ్వాడ శ్రీనివాస్.





## ఖాళీ కడుపుతో ప్రతిరోజూ ఈ నీటిని తాగితే పుష్టిగా ఉంటారు..!


జీలకర్ర నీరు తాగడం అనేది జీర్ణక్రియ నుండి బరువు తగ్గడం వరకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే సహజ నివారణ. జీలకర్ర నీరు ఎందుకు ప్రయోజనకరంగా ఉంటుందో , దానిని త్రాగడానికి సరైన సమయం ఏమిటి, దానిని ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం.జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది %-% జీలకర్ర నీరు జీర్ణ ఎంజైమ్‌లను సక్రియం చేస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది గ్యాస్, ఆమ్లత్వం, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది .

బరువు తగ్గడంలో సహాయపడుతుంది %-% జీలకర్ర నీరు జీవక్రియను పెంచుతుంది. శరీరంలో నిల్వ ఉన్న అదనపు కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది ఆకలిని కూడా నియంత్రిస్తుంది. బరువు తగ్గడాన్ని వేగవంతం చేస్తుంది.రోగనిరోధక శక్తిని పెంచుతుంది %-% జీలకర్రలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది ఇన్ఫెక్షన్లు, అనారోగ్యాలతో పోరాడటానికి సహాయపడుతుంది.

చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది %-% జీలకర్ర నీరు మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

చర్మానికి మేలు చేస్తుంది: జీలకర్ర నీరు శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. చర్మాన్ని స్పష్టంగా, ప్రకాశవంతంగా ఉంచుతుంది. ఇది మొటిమలు, ముడతలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

రక్తహీనతను నివారిస్తుంది %-% జీలకర్ర ఇనుముకు మంచి మూలం. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ మొత్తాన్ని పెంచుతుంది. ఇది రక్తహీనతను నివారించడానికి సహాయపడుతుంది.



## నిలబడి నీళ్లు తాగితే మీ పొట్టలో ఏం జరుగుతుందో తెలిస్తే షాకే..

మన శరీరానికి నీళ్లు తాగడం ఎంత ముఖ్యమో మనందరికీ తెలుసు. నీళ్లు బాడీని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాకుండా అవయవాలు సరిగ్గా పనిచేయడానికి కూడా సహాయపడుతుంది. అయితే నీరు తాగేటప్పుడు పాటించాల్సిన పద్ధతిపై చాలా కాలంగా చర్చ జరుగుతోంది. ముఖ్యంగా నిలబడి నీళ్లు తాగకూడదు అనే నియమం గురించి తరచుగా వింటుంటాం. నిలబడి నీరు తాగడం వల్ల మోకాళ్లపై ప్రత్యక్ష ప్రభావం ఉ ంటుందని భావిస్తారు. దీని వెనుక ఉన్న నిజం ఏమిటో, నిలబడి నీరు తాగడం వల్ల నిజంగా ఏ నష్టాలు కలుగుతాయో తెలుసుకుందాం.మోకాళ్లపై ప్రభావం కేవలం అపోహేనా..?

ప్రముఖ డైటీషియన్ జుహి అరోరా తన సోషల్ మీడియాలో ఈ విషయంపై స్పందించారు. ఆమె అభిప్రాయం ప్రకారం.. నిలబడి నీరు తాగడం వల్ల మోకాళ్లు దెబ్బతింటాయి లేదా ఇతర కీళ్లపై ప్రభావం చూపుతుందనే ఆలోచన ఒక అపోహ మాత్రమే. నిలబడి తాగేటప్పుడు నీరు అన్నవాహిక ద్వారా నేరుగా కడుపులోకి వేగంగా వెళుతుంది. దీనికి మోకాళ్లపై ప్రత్యక్ష సంబంధం లేదు. కొంతమంది తొందరపడి నిలబడి నీరు త్రాగినప్పుడు అజీర్ణం లేదా అసౌకర్యానికి గురికావచ్చు.

నిలబడి నీరు త్రాగడం వల్ల కలిగే 5 ప్రధాన నష్టాలు

నిలబడి నీరు తాగడం వల్ల మోకాళ్లకు నేరుగా హాని కలగకపోయినా.. ఇది జీర్ణవ్యవస్థ, మూత్రపిండాలపై ఖచ్చితంగా ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆయుర్వేదం, ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు:

జీర్ణక్రియ దెబ్బతింటుంది: నిలబడి నీరు త్రాగితే, నీరు అన్నవాహిక ద్వారా వేగంగా కడుపులోకి వెళుతుంది. ఈ వేగం జీర్ణ ప్రక్రియకు అంతరాయం కలిగిస్తుంది. దీనివల్ల అజీర్ణం లేదా గ్యాస్ సమస్యలు రావొచ్చు.

కీళ్ల నొప్పులకు కారణం: నిలబడి తాగినప్పుడు అది సిరలపై ఒత్తిడి తెస్తుంది. కాలక్రమేణా కీళ్లలో ద్రవం పేరుకుపోవడం లేదా ద్రవ సమతుల్యత దెబ్బతినడం వల్ల భవిష్యత్తులో కీళ్ల నొప్పులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

మూత్రపిండాలపై ప్రభావం: నిలబడి నీరు త్రాగితే అది ఫిల్టర్ కాకుండా వేగంగా కడుపులోకి వెళ్లిపోతుంది. దీనివల్ల నీటిలోని మలినాలు మూత్రాశయంలో పేరుకుపోతాయి. ఇది మూత్రపిండాల పనితీరును దెబ్బతీసి మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ల

## ఢిల్లీ టెస్ట్‌లో కరీబియన్ల పోరాటం.. సెంచరీకి చేరువలో క్యాంప్‌బెల్..

భారత్, వెస్టిండీస్ మధ్య జరుగుతున్న ఢిల్లీ టెస్ట్ మ్యాచ్‌లో వెస్టిండీస్ జట్టు అద్భుతంగా పోరాడుతోంది. టీమిండియా బౌలర్లు మొదటి ఇన్నింగ్స్‌లో విండీస్‌ను తక్కువ స్కోర్‌కే ఆలౌట్ చేసి ఫాలోఆన్ ఆడవలసిందిగా ఆదేశించినప్పటికీ, కరీబియన్ బ్యాటర్లు రెండో ఇన్నింగ్స్‌లో గట్టిగా నిలబడ్డారు. ముఖ్యంగా ఓపెనర్ జాన్ క్యాంప్‌బెల్ సెంచరీకి చేరువ కావడం, షై హోప్ హాఫ్ సెంచరీతో రాణించడం విండీస్‌కు ఊపిరి పోసింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్ జట్టు 2 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది. అయితే, ఇన్నింగ్స్ ఓటమిని తప్పించుకోవడానికి విండీస్‌కు ఇంకా 97 పరుగులు అవసరం.మూడో రోజు వెస్టిండీస్ జట్టు 140/4 స్కోరుతో తమ మొదటి ఇన్నింగ్స్‌ను కొనసాగించింది. అయితే, ఏ ఒక్క బ్యాట్స్‌మెన్ కూడా పెద్ద స్కోరు చేయలేకపోవడంతో,




మిగిలిన 6 వికెట్లను కోల్పోవడానికి 108 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో వెస్టిండీస్ మొదటి ఇన్నింగ్స్ 248 పరుగులకే ముగిసింది. టీమిండియాకు 270 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. దీంతో భారత కెప్టెన్ వెస్టిండీస్‌ను ఫాలోఆన్ ఆడవలసిందిగా కోరాడు. తొలి ఇన్నింగ్స్‌లో భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ అద్భుతమైన ప్రదర్శన చేసి 5 వికెట్లు పడగొట్టాడు.

### రెండో ఇన్నింగ్స్‌లో విండీస్ కౌంటర్ అటాక్

రెండో ఇన్నింగ్స్‌లో విండీస్‌కు శుభారంభం దక్కలేదు. కేవలం 35 పరుగులకే 2 వికెట్లు కోల్పోవడంతో టీమిండియా సులభంగా ఇన్నింగ్స్ విజయం సాధిస్తుందనిపించింది. కానీ, ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన జాన్ క్యాంప్‌బెల్, షై హోప్ కలిసి భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. వీరిద్దరి జోడీ అద్భుతమైన పోరాట పటిమను కనబరిచి, భారత బౌలర్లకు చెమటలు పట్టించింది.

జాన్ క్యాంప్‌బెల్ సెంచరీకి అతి చేరువలో 87 పరుగులు చేసి క్రీజులో ఉన్నాడు. షై హోప్ మరో ఎండ్‌లో నిలకడగా ఆడి 66 పరుగులు చేశాడు. ఈ జోడీ ఇప్పటివరకు 138 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. వీరి పోరాటం కారణంగానే వెస్టిండీస్ జట్టు మళ్లీ మ్యాచ్‌లో నిలబడగలిగింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ తరఫున వాషింగ్టన్ సుందర్, మహమ్మద్ సిరాజ్ చెరో వికెట్ పడగొట్టారు.

### ఇంకా 97 పరుగులు చేయాలి

మూడో రోజు ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్ స్కోరు 173/2. ఇన్నింగ్స్ ఓటమిని తప్పించుకోవడానికి వెస్టిండీస్‌కు ఇంకా 97 పరుగులు అవసరం. టీమిండియా నాలుగో రోజు ఉదయం మిగిలిన 8 వికెట్లను త్వరగా పడగొట్టి 97 పరుగుల లోపే విండీస్‌ను ఆలౌట్ చేయగలిగితే, మరో ఇన్నింగ్స్ విజయంతో సిరీస్‌ను కైవసం చేసుకుంటుంది. ఇంతకుముందు జరిగిన అహ్మదాబాద్ టెస్టులో భారత్ 140 పరుగుల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..